WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com 94940 54338
https://youtube.com/@PrabhathaSuryuduNews

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు — జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , శనివారం - 21 - సెప్టెంబర్ - 2024 ,
సంపుటి 02, సంచిక : 18, పేజీలు -4 వెల రూ.5/-

## 100 పాయింట్లు ఉండాల్సిన నెయ్యి నాణ్యత 20 పాయింట్లే ఉంది: టీటీడీ ఈవో



- తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం
- కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వు ఆనవాళ్లు
- గుజరాత్ ల్యాబ్ లో నిర్ధారణ అయిందన్న టీటీడీ ఈవో
- తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ వేశామని వెల్లడి

అమరావతి : తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగం వివాదంపై టీటీడీ ఈవో జె.శ్యామలరావు మీడియాతో మాట్లాడారు.

2

## ముంబై నటి జెత్వానీ వ్యవహారంలో కుక్కల విద్యాసాగర్ అరెస్ట్



- వేరే రాష్ట్రంలో ఉన్న అతడి ఆచూకీ గుర్తించి అరెస్ట్
- స్నేహితుడి సెల్‌ఫోన్ వాడుతున్నట్టు సాంకేతికత సాయంతో గుర్తింపు
- చాకచక్యంగా అరెస్ట్ చేసిన పోలీసులు

2

## ఇజ్రాయెల్‌పై 140 మిస్సైల్స్‌తో హిజ్బుల్లా దాడి..!

- లెబనాన్ మద్దతుగల హిజ్బుల్లా ఉత్తర ఇజ్రాయెల్‌పై మూడు వరుస దాడులకు పాల్పడింది
- ఇజ్రాయెల్ వైపు దూసుకెళ్లాల్సిన వందలాది రాకెట్ లాంచర్ బారెల్స్ని ఫైటర్‌జెట్‌లు బాంబులు వేసి ధ్వంసం చేసినట్లు సైన్యం పేర్కొంది



ఢిల్లీ: ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు పెరుగుతున్నాయి.

## కేజ్రీవాల్‌ను గెలిపించకుంటే ఢిల్లీలో విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయి!: అతిశీ



2లో

- నాలుగు నెలల పాటు విద్యుత్ ఛార్జీలు పెరగకుండా చూసుకుంటానన్న అతిశీ
- యూపీలో విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచారని వెల్లడి
- యూపీలో 8 గంటలు విద్యుత్ కోత విధిస్తున్నారన్న అతిశీ

ఢిల్లీ :ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ఉండాలంటే అరవింద్ కేజ్రీవాల్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, కాబోయే ముఖ్యమంత్రి అతిశీ అన్నారు.

## సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల బోనస్ ఇస్తున్నాం: భట్టివిక్రమార్క



- సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ఇస్తున్నామన్న ఉపముఖ్యమంత్రి
- సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90 లక్షల బోనస్ ఇస్తున్నట్లు వెల్లడి
- కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్న భట్టి

హైదరాబాద్ : సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్‌ను ప్రకటించింది. కార్మికులకు రూ.796 కోట్ల బోనస్‌ను ఇస్తున్నట్లు తెలిపింది.

# ఏపీలో భూముల ధరలపై రేవంత్ మాటలకు అమరావతి ఆన్సర్ ఇస్తుందా?

- రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రధానంగా హైదరాబాద్ లో భూముల విలువ తారాస్థాయికి చేరిందనే మాటలు
- ఏపీకి తెలంగాణను కంపేర్ చేశారు
- రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు హైదరాబాద్ బెస్ట్ ఆప్షన్ అనే మాటలు వినిపిస్తుంటాయి
- రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను 2028 నాటికి రూ.7 లక్షల కోట్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తాం



వివరాలు 2లో..

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లోనూ అన్ని రంగాలతో పాటు ప్రధానంగా రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. భారత్ లోని టాప్-10 రిచ్చేస్ట్ సిటీస్ జీడీపీలో రియల్ ఎస్టేట్ రంగం పాత్ర అత్యంత కీలకంగా మారిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రధానంగా మిగతా..2లో



2

## వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు...

- తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు చిన్న విషయం కాదు: షర్మిల
- సజ్జల, విజయసాయిరెడ్డి కూడా వైసీపీలో ఉండరన్న షర్మిల
- తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న
- జగన్ హయాం నాటి కాంట్రాక్టర్లే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని షర్మిల



# ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా... వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు

- యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానన్న మంత్రి లోకేశ్
- అభివృద్ధి చేసి చిత్తూరు జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని వ్యాఖ్య
- బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి
- రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని వెల్లడి
- రాష్ట్రప్రజలకు సేవ చేసుకునే అవకాశమిచ్చిన ప్రజలందరికీ మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు

అమరావతి : యువగళం పాదయాత్రలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. యువ గళం 100 కిమీ పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ



2లో

మేరకు గ్రామ ప్రజల ఆనందోత్సాహాల నడుమ బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను మంత్రి లోకేశ్ శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాబోయే 5 ఏళ్లలో చిత్తూరు జిల్లా మిగతా..2లో



## ఆయుధాలు వీడకపోతే.. ఆలౌట్ ఆపరేషన్ మొదలుపెడతాం: అమిత్ షా

- తన ప్రతిపాదనను పట్టించుకోకపోతే నక్సల్స్‌పై ఆలౌట్ ఆపరేషన్ మొదలుపెడతాం
- ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన 55 మంది మావోయిస్టు బాధితులను ఉద్దేశించి గాంధీనగర్ ఎంపీ అమిత్ షా
- "ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర రంగాలలో మా సంక్షేమ చర్యల ద్వారా మేము మీకు ఏ విధంగానైనా సహాయం చేస్తాము"

ఢిల్లీ : మావోయిస్టులు హింసను విడనాడాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.


2



## తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చే డాక్టర్లకు ఇదే నా హెచ్చరిక: సీఎం చంద్రబాబు

అమరావతి: ప్రకాశం జిల్లా మద్దిరాలపాడులో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. అక్టోబరు నెల మొత్తం అర్హులైన పెన్షన్ దారుల నమోదు కోసం కేటాయిస్తామని తెలిపారు. దివ్యాంగులు... రూ.6 వేల పెన్షన్ కు అర్హులా? రూ.10 వేల పెన్షన్ కు అర్హులా? లేక వారు రూ.15 వేలు పెన్షన్ కు అర్హులా? అనేది పరిశీలించి, పెన్షన్లు ఇస్తామని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్లకు చంద్రబాబు హెచ్చరికలు చేశారు. "వికలాంగులు కానివాళ్లకు కూడా సర్టిఫికెట్లు ఇస్తే, మీ ఉద్యోగాలకే ప్రమాదం వస్తుందని హెచ్చరిస్తున్నా. నేను పేదల పట్ల ఎంత ఉదారంగా ఉంటానో, మిగతా..2లో

## అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్.. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు



2లో

- తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు
- కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు
- గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోంది
- ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నది
- పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ

వార్ధా: కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్ధానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ మిగతా..2లో

# భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా?

## తిరుమల లడ్డూ వ్యవహారంపై మాజీ సీఎం జగన్ స్పందన

"సూపర్ సిక్స్ లేదు... సెవెనూ లేదు



2లో



- నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని ఖండించిన వైసీపీ అధినేత
- దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని వ్యాఖ్య
- ఒక ముఖ్యమంత్రి ఇలా అబ ద్ధాలు ఆడటం ధర్మామేనా అని విమర్శలు

అమరావతి : దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన తిరుమల లడ్డూ వ్యవ హారంపై ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ

ప్రభాత సూర్యుడు
శనివారం - 21 - సెప్టెంబర్ - 2024

## తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చే డాక్టర్లకు ఇదే నా హెచ్చరిక: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

తప్పులు చేసిన వాళ్ల పట్ల అంత కఠినంగా ఉంటాను. ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను" అని తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. ఇవాళ తాను ఇక్కడికి వచ్చింది ప్రజలతో నేరుగా మాట్లాడాలన్న ఉద్దేశంతో అని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కారం చేయాలన్న ఉద్దేశంతో వచ్చానని వివరించారు. మద్దిరాలపాడు గ్రామంలో మూడు ఇళ్లకు వెళ్లానని చంద్రబాబు తెలిపారు. తమ 100 రోజుల పాలన పట్ల వారి అభిప్రాయాలు తెలుసుకున్నానని చెప్పారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా నెలకు రూ.4 వేలు పెన్షన్ గా ఇస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ లాభం కలగాలన్నది మా లక్ష్యం. పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామని వివరించారు. ఎన్టీఆర్ రూ.35 తో పెన్షన్లకు శ్రీకారం చుట్టి, ఆ తర్వాత రూ.200 చేశారని... తాను ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్లలో రూ.2 వేలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వివరించారు. "ఇప్పుడు దాన్ని రూ.4 వేలు చేశాం. అందుకోసం ఏడాదికి రూ.35 వేల కోట్లు ఖర్చవుతుంది. ఏప్రిల్ నుంచే పెన్షన్ ఇస్తానని చెప్పాను... ఇచ్చిన మాట ప్రకారం తొలి నెలలో రూ.7 వేలు ఇచ్చాం. ఇటీవల 1వ తేదీ సెలవు వస్తే, ఉద్యోగులు బాధపడకుండా ఒకరోజు ముందే జీతం ఇచ్చాం. మా కూటమి ప్రజాప్రతినిధులు సహా, అధికారులందరూ పేదల ఇళ్లకు రావాలి, మీ కష్టాలు నేరుగా తెలుసుకోవాలి, మీ కష్టాలు చూసి మీతో అనుసంధానం కావాలని కోరుకున్నాం. మనం రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం... మన తర్వాత హర్యానాలో రూ.2,500 ఇస్తున్నారు. మనం ధనిక రాష్ట్రాల కంటే ఎక్కువ పెన్షన్ ఇస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## ఇజ్రాయెల్‌పై 140 మిస్సైల్స్‌తో హిజ్బుల్లా దాడి..!

మొదటి పేజి తరువాయి

లెబనాన్ మద్దతుగల హిజ్బుల్లా ఉత్తర ఇజ్రాయెల్‌పై మూడు వరుస దాడులకు పాల్పడింది. ఈ మూడు దాడుల్లో హిజ్బుల్లా ఉగ్రవాదాలు దాదాపు 140 మిస్సైల్‌ని ప్రయోగించారు. అయితే, దాడుల్లో ఎంత వరకు నష్టం జరిగిందన్న వివరాలు తెలియరాలేదు. అయితే, పేజర్లు, వైర్‌లెస్ వాకిటాకి తదితర వస్తువుల కారణంగా పేలుళ్లు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో జనం ప్రాణాలు కోల్పోగా.. వేలాది మంది జనం తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ఇజ్రాయెల్ ప్రమేయం ఉందని ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్‌పై హిజ్బుల్లా దాడులకు పాల్పడినట్లు తెలుస్తున్నది. హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులకు పాల్పడింది. ఇజ్రాయెల్ వైపు దూసుకెళ్లాల్సిన వందలాది రాకెట్ లాంచర్ బారెల్స్ని ఫైటర్‌జెట్‌లు బాంబులు వేసి ధ్వంసం చేసినట్లు సైన్యం పేర్కొంది. మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు సుమారు వెయ్యి బారెల్స్‌తో సుమారు వంద రాకెట్ లాంచర్స్‌పై ఫైటర్ జెట్లు దాడి చేశాయని ఐడీఎఫ్ తెలిపింది. ఇజ్రాయెల్‌ను కాపాడుకునేందుకు హిజ్బుల్లా గ్రూప్‌తో పాటు మౌలిక సదుపాయాలను నాశనం చేసేందుకు దాడులు కొనసాగిస్తామని ఐడీఎఫ్ స్పష్టం చేసింది.

## ముంబై నటి జెత్వానీ వ్యవహారంలో కుక్కల విద్యాసాగర్ అరెస్ట్

ఢిల్లీ : ముంబై నటి కాదంబరీ జెత్వానీకి గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఇబ్బందుల వ్యవహారంలో కీలక పరిణామం జరిగింది. నటి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఇవాళ (శుక్రవారం) వైసీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వేరే రాష్ట్రంలో ఉన్న అతడిని అరెస్ట్ చేసినట్టుగా తెలుస్తోంది. కాదంబరి జెత్వానీ కేసు పెట్టిన తర్వాత కుక్కల విద్యాసాగర్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నారు. తన స్నేహితుడి మొబైల్ ఫోన్‌ను వాడారు. అయితే సాంకేతికతను ఉపయోగించి అతడి జాడను పోలీసులు గుర్తించారు. అతడు ఉన్నచోటుకే వెళ్లి అరెస్ట్ చేశారు. కాగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నటి కాదంబరి జెత్వానీపై కుక్కల విద్యాసాగర్ చేసిన ఫిర్యాదు ఆధారంగానే ఆమెను పోలీసులు విజయవాడ తీసుకొచ్చారు. దీంతో ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జెత్వానీ ఈ మధ్యే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ కూడా ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్నట్టు గుర్తించారు. తప్పుడు ఆధారాలు సృష్టించడం, డాక్యుమెంట్ల ఫోర్జరీ, తప్పుడు రికార్డులను రూపొందించడంతో పాటుగా పలు ఆరోపణల వంటి సెక్షన్ల కింద పోలీసులు కేసు పెట్టారు. వీరితో పాటు మరికొందరి పేర్లను కూడా ఈ కేసులో చేర్చారు. ఈ కేసులో దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు.

## 100 పాయింట్లు ఉండాల్సిన నెయ్యి నాణ్యత 20 పాయింట్లే ఉంది: టీటీడీ ఈవో

మొదటి పేజి తరువాయి

తిరుమల లడ్డూ నాణ్యతపై కొంతకాలంగా ఫిర్యాదులు వస్తున్నాయని వెల్లడించారు. నెయ్యిలో తీవ్ర కల్తీ జరిగిందని తేలిన వెంటనే చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. జులై 6న నెయ్యిని ల్యాబ్ కు పంపామని వెల్లడించారు. వారంలో ల్యాబ్ నివేదికలు వచ్చాయని అన్నారు. ల్యాబ్ రిపోర్టు రెండు భాగాలుగా ఇచ్చారని వివరించారు 100 పాయింట్లు ఉండాల్సిన నెయ్యి నాణ్యత 20 పాయింట్లే ఉందని చెప్పారు. నెయ్యిలో భారీగా జంతువుల కొవ్వుతో కల్తీ జరిగినట్టు నిర్ధారణ అయిన నేపథ్యంలో, ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశామని ఈవో చెప్పారు. నెయ్యి నాణ్యత నిర్ధారణకు టీటీడీకి సొంత ల్యాబ్ లేదని, దాంతో గుజరాత్ లోని ఎన్ డీడీబీ ల్యాబ్ కు నెయ్యి శాంపిల్స్ పంపామని తెలిపారు. నెయ్యి కల్తీ పరీక్ష కోసం శాంపిల్స్ ఇలా బయటికి పంపడం టీటీడీ చరిత్రలో ఇదే తొలిసారి అని వెల్లడించారు. ఎన్ డీడీబీ ల్యాబ్ అనేది చాలా ప్రముఖమైనదని చెప్పారు. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ ఉన్నట్టు పరీక్షల్లో తేలిందని ఈవో శ్యామలరావు వెల్లడించారు. కిలో నెయ్యి రూ.320 నుంచి రూ.411 ధరతో సరఫరా చేశారని, స్వచ్ఛమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరని స్పష్టం చేశారు. అంత తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేస్తున్నారంటే, అందులో కల్తీ చేస్తున్నారన్న అనుమానం వచ్చిందని అన్నారు. నెయ్యిలో నాణ్యతా లోపాన్ని తాను కూడా గుర్తించానని ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. లడ్డూ నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడానని, నెయ్యి నాణ్యతపై పోటు సిబ్బంది కూడా అసంతృప్తిని వ్యక్తం చేశారని, లడ్డూ నాణ్యంగా ఉండాలంటే నెయ్యి స్వచ్ఛమైనది అయ్యుండాలని వారు చెప్పారని ఈవో వివరించారు. దాంతో, నెయ్యి నాసిరకంగా ఉందని సరఫరా కాంట్రాక్టర్లకు చెప్పామని, తాము హెచ్చరించిన తర్వాత వారు నాణ్యత పెంచారని వెల్లడించారు.

## ఏపీలో భూముల ధరలపై రేవంత్ మాటలకు అమరావతి ఆన్సర్ ఇస్తుందా?

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ లో భూముల విలువ తారా స్థాయికి చేరిందనే మాటలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో జనాభా రోజు రోజుకీ పెరిగిపోతుండటంతో పాటు ఐటీ కంపెనీలూ పెరుగుతుండటంతో.. నగరం విస్తరి స్తోంది. తెలుగురాష్ట్రాల్లో ఈ సమయంలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు హైదరాబాద్ బెస్ట్ ఆప్షన్ అనే మాటలు వినిపిస్తుంటాయి. ఈ సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా ఏపీకి తెలంగాణను కంపేర్ చేశారు. అవును... హైదరాబాద్ లోని శిల కళావేదికలో తెలంగాణ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పాలసీ (ఎం.ఎస్.ఎం.ఈ.) - 2024ను సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన... ఎం.ఎస్.ఎం.ఈ. ల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చి.. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను 2028 నాటికి రూ.7 లక్షల కోట్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే... గతంలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనే పరిస్థితి ఉండేదని.. అయితే తెలంగాణ యువత ఐటీ రంగంలో అడుగుపెట్టి, సిలికాన్ వ్యాలీని శాసించే స్థాయికి ఎదగడంతో ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని అన్నారు. ఫలితంగా... తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో వంద ఎకరాలు కొనొచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దీంతో... ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. ఈ సమయంలో... 2014-19 మధ్యకాలంలో అమరావతిలో భూమి ధరల విషయం తెరపైకి వచ్చింది. గతంలో అమరావతిలోనూ రియల్ ఎస్టేట్ బూమ్ భారీగా ఉండేదని గుర్తుచేస్తున్నారు పలువురు. ఇదే సమయంలో... ప్రస్తుతం ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలో ఉండటంతో అమరావతికి తిరిగి పూర్వ వైభవం వస్తుందని అంటున్నారు. ఇప్పటికే అందుతున్న సమాచారం మేరకు... అమరావతిలో భూముల ధరల గ్రాఫ్ పైకి చూడటం మొదలుపెట్టిందని.. వాస్తవానికి 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత నుంచే ఇది ప్రారంభమైనప్పటికీ.. ఇటీవల వరల్డ్ బ్యాంక్ లోన్ విషయం తెరపైకి రావడంతో ధరలకు రెక్కలు వస్తున్నాయని అంటున్నారు! మరి ఏపీలో భూముల ధరలపై రేవంత్ వ్యాఖ్యలకు అమరావతి ఎలాంటి ఆన్సర్ ఇస్తుందనేది వేచి చూడాలి!

# భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా?

మొదటి పేజి తరువాయి



లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందనేది ఒక కట్టు కథ అని కొట్టిపారేశారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం చంద్రబాబుది అని విమర్శి ంచారు. భక్తుల మనోభా వాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నెయ్యి శాంపిల్స్ తీసుకున్నారని, జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం విడ్డూరం అని మండిపడ్డారు. ఎప్పటి లాగా ఒకే విధానంలో లడ్డూ తయారీ సామగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగు తోందని చెప్పారు. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్ష విధానాలను ఎవరూ మార్చలేదని, ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా అని అన్నారు. ఒక సీఎం ఇలా అబద్ధాలు ఆడటం ధర్మమేనా అని జగన్ మండిపడ్డారు. జులై 17న ఎన్‌డీడీబీకి నెయ్యి శాంపిల్స్ పంపించారని, జులై 23న రిజెక్ట్ చేస్తే చంద్రబాబు ఇప్పటివరకు ఏం చేశారు?. ఎందుకు బయటకు చెప్పలేదని ప్రశ్నించారు. జరగనిది జరిగినట్టు చంద్రబాబు చెబుతున్నారని జగన్ పేర్కొన్నారు. నెయ్యి తీసుకొచ్చే ప్రతి ట్యాంకర్ సర్టిఫికెట్ తీసుకోవాలని, ప్రతి ట్యాంక్ శాంపిల్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని వివరించారు. అబద్ధాలను ప్రచారం చేయడం ద్వారా తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. మన తిరుమలను మనమే తక్కువ చేసుకుంటున్నామని అన్నారు. లడ్డూ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీకి, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తానని అన్నారు. 100 రోజుల పాలనపై ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ వ్యవహారం అని అన్నారు.

కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనపై మండిపాటు

మరోవైపు సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనపై జగన్ విమర్శలు గుప్పించారు. చంద్రబాబు వంద రోజుల పాలన అంతా మోసమేనని వ్యాఖ్యానించారు. "సూపర్ సిక్స్ లేదు... సెవెనూ లేదు. వ్యవస్థలన్నీ తిరోగమనంలో ఉన్నాయి. గోరు ముద్ద గాలికి ఎగిరిపోయింది. ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు వసతి దీవెన, విద్యా దీవెన కూడా ఇవ్వలేదు. 108, 104 ఉద్యోగులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదు. డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట. వరదలు వస్తాయని అప్రమత్తత ఉన్నా రివ్యూ చేయలేదు" అని జగన్ ఆరోపించారు.

# ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా... వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు

మొదటి పేజి తరువాయి



సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనని పేర్కొన్నారు. గతేడాది జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి తాను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిందని తెలిపారు. 11 ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2,200 గ్రామాలను స్పృశిస్తూ 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో మరెవరూ చేయని విధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 45 రోజుల పాటు 577 కి.మీ.ల మేర కొనసాగిన యువగళం పాదయాత్ర రికార్డు సృష్టించింది. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆరోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో ప్రజలంతా కళ్లారా చూశారని తెలిపారు. తన పాదయాత్రను అడ్డుకునేందుకు జీఓ నెం.1ను సైతం విడుదల చేసి, ఇదే బంగారుపాళ్యంలో తన ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. కానీ, యువగళం అన్నది తన ఒక్కడి గొంతు కాదని, 5 కోట్లమంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైందంటూ పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదన్నారు. ఇక పాదయాత్ర సమయంలో ప్రతి 100 కి.మీ.లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి మైలురాయి వేసి, అధికారంలోకి వచ్చాక నెరవేర్చాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నానని మంత్రి తెలిపారు. అందులో భాగంగా యువగళం పాదయాత్ర 8వ రోజు (3-2-2023)న బంగారుపాళ్యంలో 100 కి.మీ.లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడ తొలి మైలురాయిని ఆవిష్కరించినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం అవసరం ఉందని స్థానికులు చెప్పడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తానని ఆనాడు హామీ ఇచ్చానని తెలిపారు. అందుకే అన్నమాట ప్రకారం ఇప్పుడు ఇక్కడ ఈ సెంటర్ ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. బంగారుపాళ్యం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారని, తరచూ డయాలసిస్ కోసం దూరప్రాంతాలకు వెళ్లడానికి డబ్బు, సమయం ఖర్చవుతున్నాయి. ప్రైవేట్ డయాలసిస్ సెంటర్లకు వెళ్లి వేలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవడం ఇక్కడి పేదలకు తలకుమించిన భారంగా మారిందని మంత్రి తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అందరి ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోపే ఈరోజున బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నానని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీబాధితులు వ్యయప్రయాసల కోర్చి దూరప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుందన్నారు. తమ ఊళ్లోనే ఉచితంగా డయాలసిస్ చేయించుకునే అవకాశం దొరుకుతుందని తెలిపారు. యువగళం సందర్భంగా కుటుంబ సభ్యుడి మాదిరిగా తనపై అభిమానాన్ని చూపి, ఈరోజు రాష్ట్రప్రజలకు సేవ చేసుకునే అవకాశమిచ్చిన ప్రజలందరికీ మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

గత స్మృతులను నెమరు వేసుకున్న మంత్రి నారా లోకేశ్

యువగళం పాదయాత్ర బంగారుపాళ్యంలో 100 కి.మీ. చేరుకున్న సమయంలో తాను ఆవిష్కరించిన శిలాఫలకం దగ్గర లోకేశ్ సెల్ఫీ దిగారు. అభిమానులు తనను ఆపిన బంగారుపాళ్యం సెంటర్‌లో ఆగి స్థానికులతో మాట్లాడి పాదయాత్రలో జరిగిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. ఆ రోజున పోలీసులు మైకు లాగేయడంతో అప్పుడు తాను మాట్లాడిన భవనం ముందు సెల్ఫీ దిగారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం కొత్తగా నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఆ తర్వాత ఆసుపత్రి ఆవరణలో మంత్రి లోకేశ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్.. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమయిన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

## ఆయుధాలు వీడకపోతే.. ఆలౌట్ ఆపరేషన్ మొదలుపెడతాం: అమిత్ షా

మొదటి పేజి తరువాయి

ఆయుధాలు వదిలేసి సరెండర్ కావాలని సూచించారు. తన ప్రతిపాదనను పట్టించుకోకపోతే నక్సల్స్‌పై ఆలౌట్ ఆపరేషన్ మొదలుపెడతామని అమిత్ షా హెచ్చరించారు. 2026 మార్చి నాటికి నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అన్నారు. న్యూఢిల్లీలో బస్తర్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో వామపక్ష తీవ్రవాద(ఎల్‌డబ్ల్యుఈ) హింసాకాండ బాధితులతో మాట్లాడిన హోంమంత్రి, హింసను విడనాడాలని, ఆయుధాలు వదులుకుని లొంగిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. నక్సల్స్ హింస, భావజాలాన్ని దేశం నుంచి తుడిచిపెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించారని అన్నారు. "ఈశాన్య ప్రాంతంలోని మిలిటెంట్లు చేసినట్లుగా హింసను విడనాడాలని, ఆయుధాలు విడనాడి లొంగిపోవాలని నేను నక్సల్స్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు వినకపోతే, ముప్పును అంతం చేయడానికి త్వరలో ఆల్-అవుట్ ఆపరేషన్ నిర్వహించబడుతుంది" అని షా చెప్పారు. ఈ సమస్య ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాలకే పరిమితమైందని, మావోయిస్టులపై జరిపిన ఆపరేషన్లలో భద్రతా బలగాలు గణనీయమైన విజయాన్ని సాధించాయని కేంద్ర హోంమంత్రి చెప్పారు. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన 55 మంది మావోయిస్టు బాధితులను ఉద్దేశించి గాంధీనగర్ ఎంపీ అమిత్ షా మాట్లాడుతూ.. మేము ఈ దేశం నుండి నక్సలిజాన్ని, నక్సలిజం ఆలోచనను నిర్మూలించి శాంతిని నెలకొల్పుతాము అని పేర్కొన్నారు. పశుపతినాథ్ (నేపాల్) నుంచి తిరుపతి (ఆంధ్రప్రదేశ్) వరకు కారిడార్ ఏర్పాటు చేయాలని మావోయిస్టులు ఒకప్పుడు అనుకున్నారని, అయితే మోదీ ప్రభుత్వం దానిని ధ్వంసం చేసిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో సన్నిహిత సమన్వయంతో ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ హింసాకాండ బాధిత ప్రజల కోసం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ త్వరలో సంక్షేమ పథకాన్ని రూపొందించనుంది. "ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర రంగాలలో మా సంక్షేమ చర్యల ద్వారా మేము మీకు ఏ విధంగానైనా సహాయం చేస్తాము" అని ఆయన చెప్పారు.

## వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు...

అమరావతి : ముఖ్యమంత్రిగా తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని... జగన్ మాత్రం చెడ్డ పేరు తెచ్చుకున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైసీపీ విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను జగన్ మోసం చేశారని విమర్శించారు. విశాఖలోని రుషికొండపై కూడా కబ్జాలు చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ తో జగన్ కు ఏమాత్రం పోలిక లేదని అన్నారు. వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని జోస్యం చెప్పారు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తారని అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించడం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. జగన్ హయాంలో ఎంపిక చేసిన కాంట్రాక్టర్రే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని చెప్పారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎందుకు లైట్ గా తీసుకున్నారని ప్రశ్నించారు. లడ్డూ నాణ్యతపై రిపోర్ట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా... దానిపై చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని అడిగారు. లడ్డూకు ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఆయన నిన్ననే చెప్పారని... ఈ విషయాన్ని ఇన్ని రోజులు చెప్పకుండా ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నివేదికను బయట పెట్టారా? అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు నివేదిక గురించి మాట్లారా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశంపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని షర్మిల డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై రాష్టర గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## కేజ్రీవాల్‌ను గెలిపించకుంటే ఢిల్లీలో విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయి!: అతిశీ

మొదటి పేజి తరువాయి

రానున్న నాలుగు నెలల పాటు విద్యుత్ ఛార్జీలు పెరగకుండా తాను చూసుకుంటానన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్‌లో అత్యధికంగా విద్యుత్ ఛార్జీలు ఉన్నాయన్నారు. కేజ్రీవాల్‌ను ఎన్నుకోవడం ద్వారా ఢిల్లీలో విద్యుత్ ఛార్జీల పెరుగుదలను నివారించవచ్చన్నారు. కేజ్రీవాల్‌ను ఎన్నుకోకుంటే యూపీలో చోటు చేసుకున్న పరిస్థితులే ఇక్కడా సంభవిస్తాయన్నారు. కేజ్రీవాల్ గెలవకుంటే ఢిల్లీలో నిరంతరాయంగా విద్యుత్ కోతలు విధిస్తారన్నారు. బీజేపీ పాలనలోని యూపీలో రోజుకు 8 గంటలు విద్యుత్ కోతలు విధిస్తున్నారన్నారు. ఈ విద్యుత్ కోతలు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో కాదని, నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్‌లలో విధిస్తున్నారని మండిపడ్డారు.

## సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల బోనస్ ఇస్తున్నాం: భట్టివిక్రమార్క

మొదటి పేజి తరువాయి



ఈ మేరకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్‌ను ఇస్తున్నట్లు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి ఒక లక్షా 90 వేల రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి ఒక్కో కార్మికుడికి రూ.20 వేలు అదనంగా ఇస్తున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని వెల్లడించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు.సింగరేణిలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇప్పటి వరకు లాభాలు పంచలేదని, ఇప్పుడు తాము పంచుతున్నామన్నారు. 2023-24లో సింగరేణి లాభం రూ.4,701 కోట్లుగా నమోదయిందన్నారు. వీరందరికీ సంతోషంగా బోనస్‌ను ప్రకటిస్తున్నామని ఉపముఖ్యమంత్రి అన్నారు.

## కల్లూరు మార్కెట్ గోదాంలను పరిశీలించిన ఎమ్మెల్యే



కల్లూరు(ప్రభాత సూర్యుడు): వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని,మార్కెట్ గోదాంములను, కంప్యూటర్ కాటాల ను పరిశీలించి సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. అనంతరం మార్కెట్ కార్యాలయం లో రికార్డ్స్ పరిశీలించి, మార్కెట్ కమిటీ లో త్వరలో నిర్మించబోయే విశ్రాంతి భవన నిర్మాణ మ్యాప్ ను అధికారులు తెలుసుకొని నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కి, అధికారులు పలు సూచనలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి,ఆళ్ళకుంట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలం లో వాహనంపైన వచ్చి చైన్ చోరీ ఆకాతాయిలు

### ఎస్సై షైక్. షాకీర్ సమాచారం.



కల్లూరు(ప్రభాత సూర్యుడు): మండల ప్రజలకు పోలీసువారి హెచ్చరిక ఆకతాయిలు ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు గొలుసులను దొంగలించే ముఠా వచ్చినది అనే సమాచారం.ఈ మేరకు ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలలు,వివిధ రకాల ఉద్యోగాలకు వెళ్తున్న మహిళలు,పనులకు వెళుతున్న మహిళలపై తమ మెడలో ఉన్న బంగారాన్ని దొంగతనం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నారు కావున తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మహిళలు కు మరియు ప్రజలకు తెలియజేయుటమైననది. ఎవరైనా అనుమానంగా కనిపించిన, మీకు అపరిచితులు అని అనుమానం వచ్చిన యెడల వెంటనే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని ఎస్సై షాకీర్ తెలియచేసారు.

## చెన్నూరు హైస్కూల్ కు లాప్టాప్ వితరణ



కల్లూరు(ప్రభాత సూర్యుడు): మండల పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచుకునేందుకుగాను పాఠశాలకు ఐడియాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 40 వేల రూపాయల విలువ కలిగిన లెనోవో కంపెనీ లాప్టాప్ ను శుక్రవారం వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన ఐడియాస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ అవ్వాలి శౌరి మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన ఈ విద్యాలోక వారి సహకారం తో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలకు లాప్టాప్ లు ఉచితంగా అందజేస్తూ, వందలాదిమంది విద్యార్థులకు కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ చెన్నూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రూ మధు ,ఈ విద్య లోక కోఆర్డినేటర్ కొంగల రవిబాబు, కంప్యూటర్ టీచర్ బంకా సుజాత, పాఠశాల ఉపాధ్యాయ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మేజర్ పంచాయతీ సిబ్బంది కీ ఇన్సూరెన్స్

### ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈవో నాగేశ్వరావు ప్రత్యేక చొరవ తో



కల్లూరు(ప్రభాత సూర్యుడు): మేజర్ పంచాయతీ కార్యలయం నందు పంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా కింద మండల ఎంపీడీఓ, పంచాయతీ ఈవో లు తపాలా శాఖ ద్వారా టాటా ఏ.ఐ.జి. కంపెనీ నుండి ఒక్కో పంచాయతీ సిబ్బంది కీ పది లక్షలు రూపాయల విలువ గల ఇన్సూరెన్స్ చేయించడమైనది. ఈ కార్యక్రమంలో ఏ ఐ జి కంపెనీ ప్రతినిధులు మరియు తపాలా శాఖ,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో చంద్రశేఖర్ ఈవో నందిశెట్టి నాగేశ్వర రావు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


## కాలనీల అభివృద్ధి ప్రధాన ధ్యేయం

### కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ (ప్రభాత సూర్యుడు): వార్డుల్లోని కాలనీలన్నింటికీ అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు స్వగృహ కాలనీలో 14 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం దండెం కృష్ణారెడ్డి కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు. వార్డులలోని ప్రతి కాలనీకి సిసి రోడ్లను, ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మంగరాజు, ప్రవీణ్ రెడ్డి, లింగారెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు, కాశి, సతీష్, అశోక్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధాలు వీడకపోతే.. ఆలౌట్ ఆపరేషన్ మొదలుపెడతాం



మావోయిస్టులు హింసను, ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఆపరేషన్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈనేపథ్యంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. హింసను వీడి లొంగిపోవాలని మావోయిస్టులకు సూచించారు. ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ హింసాకాండలో 55 మంది బాధితులను ఉద్దేశించి ఆయన శుక్రవారం ఈమేరకు వ్యాఖ్యానించారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించుకున్నారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు ఒకప్పుడు నేపాల్ నుంచి పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకు కారిడార్ ఏర్పాటుచేయాలని భావించారని కానీ, మోడీనేతృత్వంలో దాన్ని ధ్వంసం చేశామన్నారు. ఈసందర్భంగా హింసను, ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎండుతున్న పంట పొలాలు

### సాగర్ నీరు తక్షణమే అందించాలి జల వనరుల శాఖ ఈఈ కి వినతి పత్రం అందజేత

కల్లూరు(ప్రభాత సూర్యుడు): వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట పొలాలు నీరు లేక కళ్ళ ముందే ఎండుతుంటే ఆగ్రహించిన రైతులు సాగర్ కాలువకు పడిన గండ్లను మరమ్మత్తులు చేసి తక్షణమే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని బీ ఆర్





ఎస్ ఆధ్వర్యం లో కల్లూరు ఎన్ఎస్పి ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు.ఎన్ ఎస్పి కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన వరి ప్రస్తుతం పొట్ట దశలో ఉందని,సాగునీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఉపయోగం లేదని రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని ఖండిస్తూ మండి పడ్డారు.సీతారామ ప్రాజెక్టు ను హడావిడిగా ప్రారంభించి ఆర్భాటం చేయడమే కానీ ప్రయోజనం లేదన్నారు.తల్లాడ కల్లూరు పెనుబల్లి మండలాల్లో వరితోపాటు మిర్చి,పత్తి,ఇతర పంటలకు సైతం నీరు అందక ఎండిపోతున్నాయి అని తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలతో సాగర్ కాలువకు గండ్లు పడటం వల్ల,పంట పొలాల్లో చుక్క నీరు లేకుండా పోయిందని,అధికారుల మధ్య సమన్వయం లేకపోవటంతో రైతులు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పొట్ట దశలో ఉన్న పంట పొలాలను కాపాడేందుకు గండ్లను మరమ్మత్తులు చేసి తక్షణం సాగర్ జలాలను విడుదల చేయాలని రైతులు జలవనరుల శాఖ ఈఈ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాలెపు రామారావు,కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు,కాటంనేని వెంకటేశ్వరరావు,షేక్ కమ్లి, పెడకంటి రామకృష్ణ,కొరకొప్పు ప్రసాద్,సిహెచ్ కిరణ్,రైతులు వల్లభనేని రవి,దేవరపల్లి భాస్కరరావు నర్వనేని అంజయ్య గొల్లమందల ప్రసాద్ రావి సూర్యనారాయణ పెద్దబోయిన మల్లేశ్వరరావు వాసిని నారాయణరావు జక్కంపూడి కిషోర్ వల్లభనేని శ్రీనివాసరావు, కుక్క అంజన్ రావు,బండి వెంకటి, జానపాటి రామారావు,కస్తాల రాజేంద్రప్రసాద్ మోదుగు వీరయ్య తాళ్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు చైతన్యం కావాలి...డా.కే.అనితా రెడ్డి

### తల్లిదండ్రులు పిల్లలతో అన్యోన్యంగా ఉండాలి

### న్యూ లయోలా హైస్కూల్ లో పిల్లలకు అవగాహణా సదస్సు

హన్మకొండ,(ప్రభాత సూర్యుడు): పిల్లలను గొప్పగా పెంచడం కాదని, మంచి విలువలతో పెంచాలని సంస్కృతీ సాంప్రదాయాలు నేర్పాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ





విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డా.అనితా రెడ్డి తెలిపారు. శుక్రవారం హన్మకొండ లష్కర్ బజార్ లోని న్యూ లయోలా స్కూల్ పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మేనుషురల్ హైజినిన్ పై అవగాహణ కల్పించారు. పాఠశాల చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనితా రెడ్డి పిల్లలకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని, చిన్నతనం నుండి క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. అతి గారాబం చేయొద్దని, ముఖ్యంగా సెల్ ఫోన్లకు పిల్లలు బానిసలుగా మారుతున్నారని, వీటిపట్ల తలిదండ్రులు ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. పాఠశాల అంటే విద్య నేర్పించడం మాత్రమే కాదని మంచి నడవడిక, క్రమశిక్షణ, మంచి విలువలు నేర్పించి దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు. చిన్నతనం నుండే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంటే ఏంటి ఎలా గుర్తించాలి, అలాంటి సంఘటనలు ఎదురైతే వారినుండి ఎలా తమని తాము రక్షించుకోవాలో పిల్లలకు ఉదాహరణలతో వివరించారు. నెలసరి సమయంలో పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు సవివరంగా పిల్లలకు వివరించారు. తల్లిదండ్రులు పిల్లలను రోజూ గమనించాలని, తగిన సమయం వారికి కెటాయించాలన్నారు. తరచూ ఇలాంటి అవగాహణా కార్యక్రమాలు నిర్వహించాలని, ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ

### పొంగులేటి సుధాకర్ రెడ్డి బాజప జాతీయ నాయకులు.

తల్లాడ (ప్రభాత సూర్యుడు):భారతీయ జనతా పార్టీ మండల శాఖ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జాతీయ నాయకులు కర్ణాటక ఇంచార్జ్ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. మండలల్లో కొందరుకీ వారు సభ్యత్వం నమోదు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం గల ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి సభ్యత్వాన్ని పునరుద్ధరణ చేసేటటువంటి ఏకైక పార్టీ భాజాపా యేనని తెలిపారు. భాజాపాలో కోట్లాదిమంది దేశ వ్యాప్తంగా యువత మహిళలు రైతులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు మన ప్రాంతంలో కూడా భాజాపాలో స్వచ్ఛందంగా అధిక సంఖ్యలోచేరుతున్నారని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ పాలన వలె మన తెలంగాణలో కూడా బజాప పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు ఆ ఫలితమే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాజపాకు ఎనిమిది సీట్లతో ప్రజలు పట్టడం కట్టారని పేర్కొన్నారు ప్రజా పరిపాలన పేరుతో ప్రజలను వంచిస్తున్నది ఈ ప్రభుత్వము అని అన్నారు ఇంతవరకు సరిగ్గా రైతులకు రుణమాఫీ చేయని చేతగాని ప్రభుత్వం అన్నారు ఈ ఖరీఫ్ సమయం అయిపోవస్తున్నా రైతుబంధు ఇంతవరకురాలేదన్నారు తక్షణమే రైతులకు రుణమాఫీ కొర్రీలు పెట్టకుండా రుణమాఫీ



చేయాలని రైతుబంధు వేయాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని అన్నారు ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కాలువలు తెగిపోతే 20 రోజులు అవుతున్నా సాగునీటికి నీరు సరఫరా చేయలేని చేతగాని మంత్రులు అని తెలిపారు. ఓ పక్క రైతుల పొలాలు ఎండిపోతుంటే మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.తక్షణమే కాలువలు మరమ్మత్తులు చేపించి నీటిని విడిచి రైతుల పంటలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు,జిల్లా నాయకులు దార్ల శంకర్ గౌడ్, చల్లానాగులు,గాథ కృష్ణారావు వాడవల్లి నాగేశ్వరరావు, రాయల రమేష్,తమ్మిశెట్టి కృష్ణ,సంగీతం సాయి చందు,పెరిక కృష్ణ, చల్ల నరేష్, ఎల్లంకి సుధాకర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

### ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి లక్ష రూపాయల విరాళం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్

అబ్దుల్లాపూర్ మెట్(ప్రభాత సూర్యుడు): పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ, పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ అండగా నిలుస్తుందని





బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు. బీఎస్పీ వాలంటరీగా పనిచేస్తున్న నల్లగొండ జిల్లా చండూరు మండలం పల్లెముల గ్రామానికి చెందిన పోలే రమాశంకర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గత రెండు రోజుల క్రితం మరణించాడు. ఆరు నెలల పసిపాప కలిగిన మృతుని కుటుంబ సభ్యులు ఆర్థికంగా పేదవారు కావడంతో, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు కార్యకర్తలు విరాళాలు సేకరించి మృతుని కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మంద ప్రభాకర్ మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, కుటుంబాలకు బీఎస్పీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేంద్ర, కార్యదర్శి ఐతరాజు అబేందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు గ్యార మల్లేష్, నల్గొండ జిల్లా అధ్యక్షులు యాకుల జయరాం, అసెంబ్లీ ఇన్చార్జ్ నేరెళ్ల ప్రభుదాస్, అసెంబ్లీ ప్రెసిడెంట్ తరంగా సుభాష్, బహుజన్ వాలంటరీ ఫోర్స్ నాయకులు సామ్రాట్ కిరణ్, మండల నాయకులు చిత్రం కృష్ణ పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద ప్రజాకోర్టును ఏర్పాటు చేయనున్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల మోడ్‌లోకి వచ్చారు. సెప్టెంబర్ 22న ఉదయం 11 గంటలకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ జంతాకీ అదాలత్‌ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో అరవింద్ కేజ్రీవాల్ తన అభిప్రాయాలను తెలియజేయనున్నారు. ఈ మేరకు పార్టీ నేత గోపాల్ రాయ్ వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులంతా జంతర్ మంతర్ వద్దకు హాజరు కావాలని పార్టీ కోరింది. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల సన్నాహకంగా పరిగణించబడుతుంది. కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసిన రోజే తాను ప్రజాకోర్టుకు వెళతానని, ప్రజలు తనను మళ్లీ ఎన్నుకునే వరకు ముఖ్యమంత్రి పదవిపై కూర్చోబోనని చెప్పారు. అప్పటి నుంచి అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ప్రచారంలో చురుగ్గా ఉంటారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సీఎం పదవిని వీడిన తర్వాత, కేజ్రీవాల్ తొలిసారిగా జంతర్ మంతర్ నుంచి బీజేపీకి వ్యతిరేకంగా ఫ్రంట్ తెరవనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మీకు తెలియజేద్దాం. ఇలాంటి పరిస్థితుల్లో కేజ్రీవాల్ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు వ్యూహాలు రచించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న అతిషి

నేడు అంటే సెప్టెంబర్ 21వ తేదీన ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరగనుంది. అతిషి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు, ఆమెతో పాటు ఆమె 5 మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు, వీరిలో గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ మరియు ముఖేష్ అహ్లావత్ ఉన్నారు. అరవింద్ కేజ్రీవాల్ నేటి నుంచి హర్యానా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. కేజ్రీవాల్ ఈరోజు రోడ్ షోలో పాల్గొననున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 13 కార్యక్రమాల్లో కేజ్రీవాల్ పాల్గొంటారని, ఇందులో రానియా, భివానీ, మెహమ్, అసంద్, బల్లాభ్‌గఢ్‌తో సహా ఇతర నియోజకవర్గాలు ఉంటాయని పార్టీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ సందీప్ పాఠక్ తెలిపారు.

## బ్యాంకులు షరతులు లేకుండా పేదలకు రుణాలు ఇవ్వాలి..




**హైదరాబాద్, :** పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈదేశంలో తెల్లరేషన్ కార్డు సంఖ్య తగ్గాలన్నారు. ఉచితాలు వద్దు మేం బ్రతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలని తెలిపారు. దేశం అటువైపు వెళ్ళాలి.. ప్రజలు వారి కాళ్ళ మీద బ్రతికే దిశగా ఎదగాలన్నారు. పీఎం విశ్వకర్మ మొదటి వార్షికోత్సవ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్. విద్యానగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ట్రైనింగ్ అని తెలిపారు. ఆడపిల్లలు కూడా సమాజంలో సమానంగా ఎదుగుతున్నారని అన్నారు. తిండికి లేకపోయినా తల్లిదండ్రులు పిల్లల్ని చదివిస్తున్నారని అన్నారు. భారతదేశం యువశక్తి గల దేశం.. ఆ యువశక్తి పాన్ డబ్బాల దగ్గర ఉండకూడదు అని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ట్రైనింగ్ ఇప్పిస్తుందని తెలిపారు. ప్రోత్సాహకాలు అందిస్తుందని.. నా తపన కూడా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. స్వయంశక్తి మీద బ్రతికేలా చేయడం అని తెలిపారు. పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. పెద్దలు బ్యాంక్ రుణాలు ఎగ్గొడుతున్నారేమో కానీ మన మహిళా సంఘాలు 98 శాతం రిపేమెంట్ చేస్తున్నాయన్నారు. నైపుణ్యం, సృజనాత్మకత ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. ప్రాచీన వృత్తులు కాపాడుకోవాలి. దీనికోసం నేను మంత్రిగా ఉన్నప్పుడు నిత్యం ఆరాటపడ్డానని తెలిపారు. వృత్తి పనులు చేసే వారు సమాజం మేలు చేసేవారన్నారు. చేతి వృత్తుల వారు జీవితాలను త్యాగం చేసి మానవ కళ్యాణానికి తోడ్పడే వాళ్ళు. వారికి ఏం ఇచ్చినా తక్కువే అన్నారు. చేతి వృత్తుల వారి పట్ల మన మైండ్ సెట్ మారాలి. వారిపట్ల చిన్న చూపు తగదన్నారు. ఆపదలో ఉన్నవాడికి అవసరం ఉన్నవాడికి సాయం చేసేవాడే నిజమైన మనిషి అని తెలిపారు. 77 సంవత్సరాల తరువాత కూడా ఈ దేశంలో పేదరికం ఉంది, ఆకలి ఉందనే ప్రధాని నరేంద్ర మోడీ గారు పీఎం విశ్వకర్మలాంటి స్కీంలు తీసుకువచ్చారన్నారు. ఈదేశంలో తెల్లరేషన్ కార్డు సంఖ్య తగ్గాలన్నారు. ఉచితాలు వద్దు మేం బ్రతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలన్నారు. దేశం అటువైపు వెళ్ళాలి.. ప్రజలు వారి కాళ్ళ మీద బ్రతికే దిశగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ పూర్తి చేసినవారికి సర్టిఫికెట్లు అందించారన్నారు.

## నేషనల్ పోలీసు అకాడమీలో 76వ ఐపీఎస్ ప్రొబేషనర్ల అవుట్ పరేడ్..



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో 76వ ఐపీఎస్ ప్రొబేషనర్ల ఔట్ పరేడ్ జరిగింది. 2023 బ్యాచ్‌కు చెందిన 188 మంది ట్రైనీ ఐపీఎస్‌లు తమ శిక్షణను పూర్తి చేశారు. వీరిలో 56 మంది మహిళా ఐపీఎస్‌లు ఉన్నారు. 76వ ఆర్ఆర్ (రెగ్యులర్ రిక్రూట్) ఐపిఎస్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు కేంద్ర హెూం మంత్రి నిత్యానంద రాయ్ హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న 188 మందిలో 109 మంది ఇంజినీరింగ్, 15 మంది ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అలాగే న్యాయశాస్త్రంలో నలుగురు, ఆర్ట్స్‌లో 28 మంది, సైన్స్‌లో 22 మంది, వాణిజ్యంలో ఎనిమిది మంది, ఇతర డిగ్రీల్లో ఇద్దరు గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అలాగే 188 మంది ట్రైనీ ఐపీఎస్‌లకు యువత ఎక్కువ. 25 ఏళ్లలోపు వారు 15 మంది, 25-28 ఏళ్లలోపు వారు 102 మంది ఉన్నారు. మహిళా ఐపీఎస్ అధికారులు 54 మంది ఉండగా అందులో 38 మంది అవివాహితులే. అలాగే, 134 మంది పురుషులలో 116 మంది అవివాహితులే. కాగా, 76వ ఆర్ఆర్ (రెగ్యులర్ రిక్రూట్) ఐపీఎస్ బ్యాచ్‌లో 188 మంది భారతీయులు, 19 మంది విదేశీయులు ఫేజ్-1 బేసిక్ కోర్సులో మొత్తం 207 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ తెలిపారు. 19 మంది విదేశీయుల్లో నేపాల్, భూటాన్, మారిషస్, మాల్దీవులకు చెందిన వారున్నారు.

## కాంగ్రెస్ నేతలు విదేశాలకు వెళ్లి ఇలాంటి స్పీచ్‌లు ఇస్తున్నారు



**న్యూఢిల్లీ,:** కాంగ్రెస్ పార్టీ నేతలు విదేశాలకు వెళ్లి అక్కడ దేశ వ్యతిరేక ప్రసంగాలు చేస్తుంటారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్‌లు, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారని చెప్పారు. భారత సంస్కృతిని గౌరవించే పార్టీ గణపతి పూజను అగౌరవపరచదని, కాంగ్రెస్ పార్టీకి గణపతి పూజతోనూ సమస్య ఉందని విమర్శించారు. తాను గణపతి పూజకు వెళ్లడంతో దీన్ని వారు సమస్యగా భావిస్తున్నారని చెప్పారు. ఇవాళ మహారాష్ట్రలోని వార్ధాలో పర్యటించిన ప్రధాని మోదీ రాష్ట్ర ప్రభుత్వ ఆచార్య చాణక్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పథకాన్ని ప్రారంభించారు. అలాగే, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత మహారాష్ట్ర ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో మోదీ మాట్లాడుతూ.. మహారాష్ట్ర మొత్తం గణేశ్ చతుర్థిని జరుపుకుంటుంటే, కర్ణాటకలో మాత్రం గణేశుడి విగ్రహాన్ని పోలీసు వ్యానులో ఎక్కించారని చెప్పారు. దీనిపై దేశ మొత్తం బాధపడుతుంటే కాంగ్రెస్ మిత్రపక్షాలు మాత్రం నిశ్శబ్దంగా ఉంటున్నాయని నరేంద్ర మోదీ అన్నారు. హిందూ సంప్రదాయాలను పణంగా పెడుతూ, బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ తన తీరును కొనసాగిస్తోందని చెప్పారు. కాగా, కొన్ని నెలల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది.

# ఉపాధి ఓకే.. నైపుణ్యాలేవి..

### దేశంలోని ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో నైపుణ్యాల లేమి
### ఇంజినీరింగ్ రంగంలో 60 శాతం కంటే ఎక్కువగా ఉద్యోగావకాశాలు
### ప్రముఖ రిక్రూటింగ్ కంపెనీ టీమ్‌లీజ్ డిగ్రీ అప్రెంటిస్‌షిప్ నివేదిక వెల్లడి



అమరావతి: దేశంలోని ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో ఉపాధికి తగిన నైపుణ్యాలు కొరవడుతున్నాయి. ఇంజినీరింగ్ రంగంలో గ్లోబల్ పవర్‌హౌస్‌గా భారతదేశం కీర్తి గడిస్తున్నా.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరగడం లేదు. పారిశ్రామిక, ఐటీ సంస్థల డిమాండ్ తీర్చడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని సాధించలేకపోతున్నారు. ఏటా దేశంలో 15 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు డిగ్రీ పట్టాలు తీసుకుని బయటకు వెళ్తుంటే.. వారిలో కొందరికే ఉపాధి దొరుకుతోంది. ఈ క్రమంలోనే దేశంలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల సంఖ్యకు, ఉపాధికి మధ్య గణనీయమైన అంతరం కొనసాగుతోంది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ప్రోగ్రామ్‌ల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, నాణ్యమైన విద్య లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. లాభాపేక్షతో కూడిన యాజమాన్యాలు, నైపుణ్య విద్య లేకపోవడం, రోట్-లెర్నింగ్ పద్ధతులపై దృష్టి పెట్టడం, అధ్యాపకుల కొరత ఉన్నత విద్యను వేధిస్తున్న ప్రధాన సమస్యలుగా మారాయి.

### నైపుణ్య లేమికి కారణాలివీ..

' పాత సిలబస్‌తోనే పాఠాలు: కోర్సు కంటెంట్ ఉపాధి తర్వాత ఉద్యోగ పరిశ్రమలో వాస్తవికతకు సహాయపడేలా ఉండటం లేదు. మార్కెట్‌కు ఏది అవసరమో భారతీయ విద్య అందించలేకపోతోంది. ' నాణ్యమైన అధ్యాపకుల కొరత: భారతదేశంలో 33వేల కంటే ఎక్కువ కళాశాలలు ఇంజనీరింగ్ డిగ్రీలు మంజూరు చేస్తున్నాయి. ఈ విద్యాసంస్థలన్నిటికీ నాణ్యమైన ఉపాధ్యాయులు లేరు. బహుళజాతి కంపెనీలు, చిన్న ఇంజనీరింగ్ కంపెనీల్లో వడపోత తర్వాత అధ్యాపకుల ఎంపిక జరుగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాల్లో మాదిరిగా కాకుండా భారతీయ అధ్యాపకులు తెలివైన విద్యార్థులను సృష్టించే నైపుణ్యాలను అందించలేకపోతున్నారు. విద్యావంతులైన ఇంజనీర్లు ఉపాధ్యాయ వృత్తిలో అభిరుచితో కాకుండా జీవనోపాధి కోసమే చేరుతున్నారు. ' ఆవిష్కరణలు, పరిశోధన లేకపోవడం: విద్యార్థులు తమను తాము నిరూపించుకునేందుకు, ఆలోచించడానికి తగినంతగా ప్రేరణ లభించడం లేదు. ' తప్పు విద్యా విధానం: సెమిస్టర్ విధానంతో నిరంతరం విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పట్టడానికే పరిమితమై మూల్యాంకన ప్రక్రియపైన, నిరంతర అభ్యాసంపైన ఆసక్తి చూపడం లేదు. వారు మంచి గ్రేడ్‌లను మాత్రమే కోరుకుంటున్నారు.' నైపుణ్యం-ఆధారిత విద్య లేకపోవడం: నైపుణ్యం ఆధారిత విద్య ఉండటం లేదు. ఇంజనీరింగ్ విద్యార్థులు వాస్తవ ప్రపంచంలో ఎదుర్కొనే సమస్యల ఆధారంగా శిక్షణ పొందటం లేదు. ' సరైన ఆంగ్ల నైపుణ్యాలు లేకపోవడం: ఇంగ్లిష్ కమ్యూనికేటివ్ నైపుణ్యాలు లేకపోవడం, విశ్లేషణాత్మక, పరిమాణాత్మక నైపుణ్యాలు నిరుద్యోగానికి కారణం అవుతున్నాయి. అంతర్జాతీయ కస్టమర్లతో కమ్యూనికేట్ చేయాల్సిన ఐటీ ఉద్యోగులకు ఇంగ్లిష్ పరిజ్ఞానం తప్పనిసరి. ప్రస్తుత ఉద్యోగ పరిశ్రమలో సాఫ్ట్ స్కిల్స్ చాలా ముఖ్యమైనవిగా మారాయి.

### అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ అనివార్యం

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి వృత్తిపరమైన శిక్షణతోనే సాంకేతిక విద్యను జత చేయాలని టీమ్‌లీజ్ నివేదిక పేర్కొంది. తద్వారా యువ ఇంజనీర్లు తొలిరోజు నుంచీ పరిశ్రమల్లో పని చేయడానికి సిద్ధంగా ఉంటారని చెబుతోంది. అందుకే అప్రెంటిస్ షిప్, ఇంటర్న్‌షిప్ అనివార్యంగా చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. వాస్తవానికి కంపెనీలు ఉద్యోగులను ఎంపిక చేసుకున్న తర్వాత శిక్షణ కోసం వారిపై ఎక్కువ ఖర్చు చేయకూడదని భావిస్తున్నాయి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లోని సమస్యలతో పాటు ఇంగ్లిష్ భాషకు సంబంధించిన సమస్యలు ఉద్యోగానికి అడ్డంకిగా మారుతున్నాయి. ఇక్కడ టైర్-1 నగరాల నుంచి వచ్చే విద్యార్థులతో పోలిస్తే టైర్-2 నగరాల నుంచి వచ్చిన విద్యార్థులకు తక్కువ ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయి. టైర్-2 నగరాల్లోని విద్యార్థులకు 24 శాతం తక్కువ ఉద్యోగ అవకాశాలతో పాటు జీతంలోనూ చాలా వ్యత్యాసం ఉంటోంది.

### 15 లక్షల్లో 10 శాతం మందికే ఉద్యోగాలు

ప్రముఖ రిక్రూటింగ్ కంపెనీ టీమ్‌లీజ్ డిగ్రీ అప్రెంటిస్‌షిప్ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకొస్తుంటే.. వారిలో కేవలం 10 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు దక్కుతున్నాయని పేర్కొంది. దేశంలో ఇంజనీరింగ్ రంగంలో 60 శాతం కంటే ఎక్కువగా ఉద్యోగావకాశాలు ఉంటే.. వాటిలో 45 శాతం మందికి పైగా పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. వాస్తవానికి పరిశ్రమలు సైబర్ సెక్యూరిటీ, ఐటీ, రోబోటిక్స్, డేటా సైన్స్ వంటి డొమైన్‌లలో నైపుణ్యాన్ని ఎక్కువగా కోరుకుంటున్నాయి. దీనికితోడు కృత్రిమ మేధ (ఏఐ)తో పోటీపడి పని చేయాల్సిన పరిస్థితుల్లో విద్యార్థులు సంప్రదాయ విద్య ఒక్కటే నేర్చుకుంటే సరిపోదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. వచ్చే రెండు మూడేళ్లలో 'ఏఐ', కట్టింగ్ ఎడ్జ్ సాంకేతికతలో అధునాతన నైపుణ్యాలు కలిగిన సుమారు 10 లక్షల మంది ఇంజనీర్లు అవసరమని ప్రభుత్వేతర ట్రేడ్ సంస్థ 'నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్-సర్వీస్ కంపెనీస్' (నాస్కామ్) అంచనా వేసింది. డిజిటల్ ప్రతిభలో డిమాండ్-సరఫరా అంతరం ప్రస్తుతం 25 శాతం నుంచి 2028 నాటికి 30 శాతానికి పెరుగుతుందని అభిప్రాయపడింది. ఏఐ, ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్ పరిశ్రమల్లో వస్తున్న మార్పులు సైతం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు సాధించడంలో సవాల్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బడి.. ఇక త్రీడీ!

### రాష్ట్రంలోని సర్కారీ స్కూళ్లలో డిజిటల్ విద్యకు ఏర్పాట్లు
### వర్చువల్ రియాలిటీ, త్రీడీ విధానాల్లో పాఠాల బోధన
### ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడుల్లో హైటెక్ హంగులు
### గతంలోనే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచనలు...
### రాష్ట్రంలో అమలు చేయడంపై ప్రభుత్వం ఫోకస్
### అవసరమైన మౌలిక సదుపాయాలు, ఏర్పాట్లపై పరిశీలన
### నిపుణులతో పలు దఫాలుగా చర్చలు జరపనున్న అధికారులు



హైదరాబాద్: క్లాస్ రూంలో తాజ్‌మహల్ పాఠం చెప్పడం కాదు.. తాజ్‌మహల్ పక్కనే ఉండి వివరిస్తున్నట్టుగా ఉంటే.. విత్తనం మొలకెత్తే దగ్గర్నుంచి.. చెట్టుగా మారి.. పూలు, కాయడం మొత్తాన్ని ప్రత్యక్షంగా చూసిన అనుభూతి వస్తే.. విద్యార్థులకు ఈ థ్రిల్లే వేరు. సబ్జెక్ట్‌పై మంచి అవగాహన రావడమేకాదు, చదువుకోవడం, నేర్చుకోవడంపై మరింత ఆసక్తి కలగడమూ ఖాయమే. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలోనే ఈ తరహా డిజిటల్ బోధన అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు వర్చువల్ రియాలిటీ (వీఆర్), త్రీడీ విధానాల్లో పాఠాలు బోధించే ఏర్పాట్లపై రాష్ట్ర సర్కారు దృష్టిసారించింది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్లపై పరిశీలన జరుపుతోంది. నూతన విద్యా విధానంలో భాగంగా దీనిని అమల్లోకి తీసుకురానుంది. ఇటీవల రాష్ట్రంలో డిజిటల్ విద్యా బోధనపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా.. అధికారుల నుంచి ప్రభుత్వం నివేదిక కోరింది. విద్యాశాఖ అధికారులు డిజిటల్ బోధనకు గల అవకాశాలు, అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరిస్తున్నారు. నిపుణులతో చర్చించి నివేదిక రూపొందించేందుకు సిద్ధమవుతున్నారు.

### రెండేళ్ల కిందటి నుంచే ప్రయత్నాలు

వర్చువల్ రియాలిటీ, త్రీడీ వంటి డిజిటల్ బోధన వల్ల విద్యలో నాణ్యత పెరుగుతుందని కేంద్ర అధ్యయనాలు తేల్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు సర్కారీ బడుల్లో అత్యాధునిక సాంకేతికత సమకూర్చుకుని, డిజటల్ బోధనను అమలు చేయాలని కేంద్రం కోరింది. ఇందుకోసం అయ్యే వ్యయంలో 60శాతం భరిస్తామని ప్రకటించింది. వాస్తవానికి ఈ ప్రయత్నం 2022లోనే మొదలైంది. అవసరమైన మౌలిక వసతులనూ గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యపై రెండేళ్ల క్రితం కొంత కసరత్తు జరిగింది. త్రీడీ విద్యను రెండు స్కూళ్లలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. కానీ ప్రతిపాదనల దశలోనే అది ఆగిపోయింది.

### ఆధునిక విద్యకు ఎన్నో అవసరాలు!

స్కూళ్లలో డిజిటల్ బోధనకు 75 అంగుళాల మానిటర్లు అవసరం. కంప్యూటర్లు, వర్చువల్ రియాలిటీ, త్రీడీ పరికరాలతో కూడిన స్మార్ట్ క్లాస్‌రూంలు, మెటల్ ఫ్రేమ్ కూడిన బోర్డ్, పాఠ్యాంశాల బోధన కోసం యాప్‌లు, ట్యూబ్‌లైట్లు, గ్రీన్‌బోర్డ్‌లు, విద్యుత్ అంతరాయంతో ఇబ్బంది రాకుండా యూపీఎస్‌లు వంటివి అవసరం. దీనికితోడు వేగవంతమైన ఇంటర్నెట్, వైఫై తప్పనిసరి. విద్యార్థులకు కావాల్సిన ఆడియో, వీడియో, త్రీడీ చిత్రాలు, గ్రాఫ్‌లు, మ్యాప్‌లు, వీడియోలను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఉండాలి. యానిమేషన్, త్రీడీ చిత్రాలను ఉపయోగించే సాంకేతికత ఉండాలి.

### కొత్త టెక్నాలజీలతో సులువుగా..

ఇప్పుడు డిజిటల్, త్రీడీ, వర్చువల్ విద్యా బోధన సులువుగా మారిందని నిపుణులు తెలిపారు. గతంలో ప్రొథీయమ్ బోర్డ్ వాడాల్సి వచ్చేదని.. దానితో ఒక్కో బడికి రూ.25 లక్షల దాకా వెచ్చించాల్సి వచ్చేదని.. ఇప్పుడు తక్కువ ఖర్చయ్యే కొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం ప్రొజెక్టర్, స్మార్ట్ టచ్ స్క్రీన్ టీవీలను వాడుతున్నారని.. బోధనకోసం వాడే కంటెంట్‌ను బడిలోని కంప్యూటర్‌లోనే ఇన్‌స్టాల్ చేయడానికి వీలుందని వెల్లడించారు. బోధన కంటెంట్ ఉచితంగా కూడా దొరుకుతుందని.. కాకపోతే స్థానికతను దృష్టిలో ఉంచుకుని కంటెంట్ రూపొందించుకుంటే సరిపోతుందని స్పష్టం చేశారు. కంటెంట్‌ను తగిన మెళకువలతో అందిస్తే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.

### సూచనలు, అంచనాలివీ..

6 నుంచి 10 తరగతుల వరకు రికార్డు చేసిన డిజిటల్ కంటెంట్‌ను ఇంటర్నెట్ సాయంతో వినేలా చేయవచ్చు. టీచర్లు చెప్పే లైవ్ పాఠాలు ఇంటివద్దే వినే, చూసే వీలుంటుంది. ప్రతి పాఠశాలలో రెండు డిజిటల్ క్లాస్ రూంలను ఏర్పాటు చేయాలి. ఇందులో ప్రొజెక్టర్, కంప్యూటర్లు, డిజిటల్ తెర, ఇంటరాక్టివ్ వైట్ బోర్డులు.. ఇలా మొత్తం 25 ఎలక్ట్రానిక్ పరికరాలు అమర్చాల్సి ఉంటుంది. ప్రయోగాత్మక పరిశీలన కోసం రాష్ట్రంలో 3 వేల స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇందులోనే వర్చువల్, డిజిటల్, త్రీడీ పాఠాలు చెప్పవచ్చు. ఒక్కో స్కూల్‌కు రూ.10 లక్షల వరకూ ఖర్చు అవుతుందని అంచనా. ఇలా మొత్తంగా 300 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని విద్యాశాఖ అంచనా వేసింది.

### ఇంటర్నెట్, ఇతర వసతులు కల్పించాలి


మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టడం స్వాగతించాల్సిన అంశం. ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన ముఖ్యం. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో స్కూళ్లకు ఇంటర్నెట్ నెట్ సదుపాయం లేదు. కొన్నిచోట్ల వేగం సరిగారాదు. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలి. డిజిటల్ విద్యా బోధన వల్ల ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది.

పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

### లోకల్ కంటెంట్ అవసరం

డిజిటల్, త్రీడీ విద్యా బోధన ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలనే మారుస్తుంది. అయితే ఎక్కడి నుంచో పాఠాలు దిగుమతి చేసుకుంటే లాభం లేదు. జాతీయ స్థాయిలో రూపొందించిన పాఠాలు. స్థానిక పరిస్థితులను ప్రతిబింబించేలా వీడియోలు, యానిమేషన్ ఉండాలి. దీనిపై రాష్ట్రంలో కొన్ని సంస్థలు పనిచేస్తున్నాయి. వాటి భాగస్వామ్యాన్ని తీసుకోవాలి. విద్యార్థులకు పాఠం చెప్పే సమయంలోనే డిజిటల్, త్రీడీ విధానాలను వినియోగించాలి. కేవలం రివిజన్ సమయంలో వాడితే ప్రయోజనం ఉండదు.

# బీసీగణనా.. కులగణనా



కొన్ని నెలల క్రితం తెలంగాణ ప్రభుత్వం, బిహార్ రాష్ట్రంలో చేపట్టిన కులగణనకు సంబంధించిన ప్రధాన అధికారి అయిన ఐ.ఏ.ఎస్. అధికారి రాజేందర్‌ను ఆహ్వానించి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించింది. బిహార్ పరిణామాలను ఆయన సవివరంగా వివరించడంతో తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చింది. అప్పటికే వకుళాభరణం కమిషన్ ప్రభుత్వానికి సూచించిన సిఫారసుల మేరకు మంత్రి మండలి సైతం కులసర్వేకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వం శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించుకున్నది. అందుకు అనుగుణంగా జీవోఎంఎస్. నెం. 26ను మార్చి 15న ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఇది ఇంతవరకు సవ్యంగానే ముందుకు సాగింది. కానీ ఆ తర్వాత ప్రభుత్వం జీవో ఇచ్చిన విషయాన్ని విస్మరించింది. జీవో విడుదల చేసి ఇప్పటికీ సుమారు ఆరు నెలలు దాటవస్తున్నా.. కులసర్వేకు సంబంధించిన నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రభుత్వం ఎలాంటి ముందడుగు వేయలేదు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్‌కు కొత్త పాలక మండలిని నియమించింది. ఈ కమిషన్‌నే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్‌ల శాతాన్ని నిర్ణయించడానికి వీలుగా నియమించినట్టు జీవోలో తెలిపింది. దీంతో కులగణన అంశం మాటేమిటని బీసీ సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.

### ఈ నేతలకు స్పష్టతనివ్వాలి!

స్థానిక సంస్థల ఎన్నికలను ఓటర్ల జాబితా పద్ధతిలో నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియా చిట్‌చాట్‌లలో చెప్పినా.. బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాత్రం కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని బహిరంగ సమావేశాలలో ప్రకటిస్తున్నారు. దీని కారణంగానే ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇటీవలి బీసీ కమిషన్ జీవోలో కేవలం బీసీ కులాల సర్వే అంటున్నారు. మరి ముఖ్యమంత్రి, మంత్రులు దీనిపై పూర్తి భిన్నమైన ప్రకటనలు ఎందుకు చేస్తున్నారు? ప్రభుత్వానికి నిర్మాణాత్మక విధాన నిర్ణ యాలు ఉండాలి. సమిష్టిగా మంత్రిమండలిలో చర్చించుకుని దరిమిలా, ప్రభుత్వ పాలసీని ప్రజలకు తెలియపరచాలి. కులగణన వలన అందుబాటులోకి వచ్చే గణాం కాలు, సమాచారం ఆధారంగా చర్యలను చేపడితే సమాజంలో అంతరాలు తగ్గడానికి, అభివృద్ధిని అందుకోని వర్గాలను ప్రగతి పథంలోకి తీసుకురావడానికి గొప్ప అవకాశంగా తీసుకొని ప్రభుత్వం తన ప్రణాళికలను కొనసాగించాలి.

### కుల సర్వే చేయడమే బెటర్!

కులగణన వెంటనే చేపట్టాలని రాష్ట్రంలో క్రమంగా ఉద్యమాల తీవ్రత పెరుగుతూనే ఉంది. ఆమరణ దీక్షల స్థాయికి చేరుకుంది. కులసంఘాల నేతలకు దీనిపై ఒక స్పష్టత ఇస్తే అనవసర ఆందోళనలు దూరమవుతాయని గట్టిగా నమ్ముతున్నాం. రేవంత్ ప్రభుత్వం కులగణన చేస్తామని జీవో ఇచ్చి జాప్యం చేయడం సరైన పద్ధతి కాదు. అందుకే వీలైనంత తొందరగా రాష్ట్రంలో మొత్తం జనాభా కులసర్వేకు ప్రభుత్వం ముందుకు రావాలి. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టబోయేది కేవలం బీసీ కులాల సర్వేనా? లేదా మొత్తం కుల సర్వేనా? సమాజానికి స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రజల్లో అనవసర గందరగోళాన్ని సృష్టించిన వాళ్లమవుతాం.